JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్తుల ప్రపంచం

జనవరి 2024

సాతాను ఎన్ని విధములైన
అగ్ని అస్త్రములను
సంధించినను మన దేవుడు అన్ని

# కీడులకు

## దూరముచేయును!





యవ్వనస్థుల ప్రపంచము పత్రిక యొక్క
అందరు చదువరులకు, లిఖితులకు,
తర్జుమా చేయువారికి యేసు
విడిపించుచున్నాడు కుటుంబము
తరపున మా యొక్క నూతన సంవత్సర
శుభాకాంక్షలు!

WELCOME
2024
HAPPY
New Year

# లోపల....







## యవ్వనస్తుల ప్రపంచం

యేసు విడిపించుచున్నాడు అన్ని శాఖలలో చందా చెల్లించి మీరు యవ్వనస్థుల ప్
రపంచము చందాదారులు కావచ్చును. youth.jesusredeems.com అనబడే
website ద్వారా ఆన్ లైన్ చందా చెల్లించి పొందుకొనవచ్చును.
ఇంకా సంప్రదించుటకొరకు 9750955547

JESUS REDEEMS MINISTRIES

యేసు విడిపించుచున్నాడు యవ్వనస్థుల ప్రపంచం,
నాలుమావడి, తూత్తుకుడి – 628 211.
Phone: 04639 – 353333 | Cell: 9750955547
E-mail: youth@jesusredeems.org
www.jesusredeems.com | youth.jesusredeems.com

# ప్రధాన ద్వారము




ప్రియమైన యవ్వన హృదయులకు
ప్రియమైన శుభములు !

అక్టోబరు నెల 7వ తేదిన ఇశ్రాయేలు దేశమును మరచిపోలేనివిధముగా, Hamas తీవ్రవాదులు 5000 మందు పాత్రల వర్షము 20 నిమిషములు కురిపించి ఇశ్రాయేలు దేశమును నేలకూలునట్లు చేసెను. ఎటువంటి సమయములో లేని స్థాయికి 'అంతరిక్ష తాకిడి, నేల మార్గముగుండా తాకిడి', 'జల మార్గ తాకిడి అని పలు రకాలుగా తాకిడిని జరిపి', ఇశ్రాయేలు దేశములో ఒక భారీ నష్టమును సృష్టించి 248కి పైబడినవారిని బందీలుగా చెరపట్టుకొనిపోయారు. 1377కి ఎక్కువైనవారు చంపబడ్డారు. కొన్ని వేలమంది గాయపడ్డారు, కొంత మంది సైనికులు మరణించారు. Iron Dome అనబడే రక్షణ కవచం ఇశ్రాయేలు దేశము చుట్టు ఉండినందువలన, 5000 Missile లు ఒకే సమయమందు తాకినప్పుడు, కొంతవరకు నష్టము మాత్రము జరిగెను. అంతేకాదు, ఇశ్రాయేలు దేశము బలము కలిగినందుకు ముఖ్య కారణము సైన్యము ముఖ్యమైనది. పెద్ద దేశమును ఏర్పరచి ఇశ్రాయేలు దేశమును అంతా నియంత్రించవచ్చును అని Hamas పన్నాగము పన్నినా కాని ఒకే రోజున లేచి ఎదురు తాకిడి ప్రారంభించింది ఇశ్రాయేలు సైన్యము. గాజా సరిహద్దులో ఒక పెద్ద నష్టమును కలుగజేసారు. పాలస్తీనాకు సహాయముగా సిరియా మరియు లెబనోను సహాయమునకు వచ్చి ఇశ్రాయేలు మీద తాకిడిని జరిపించారు. కాని ఇశ్రాయేలు తాకిడి జరిపారు. కాని ఇశ్రాయేలు ఒక సిరియా దేశముగా ఉండినా కూడ, తన చుట్టు ఉండే అన్ని శత్రు దేశములకు సవాళ్లు విసిరినది.



Hamasని మొత్తము గుంపును నాశనముచేసే వరకు విశ్రాంతి తీసుకొనము అని ఇశ్రాయేలు సైన్యము నిర్ణయించినది. అందులో నేటి వరకు నిలిచి యున్నది. ఎన్ని క్షిపణులను ఇశ్రాయేలు దేశము మీద విసిరినను ఎవరి ద్వారాను ఇశ్రాయేలు దేశమును పడగొట్టుటకు సాధ్యపడలేదు, జయించుటకు కాకపోయేను, కారణము, Israelయొక్క Iron dome కన్నా, దేవుని యొక్క హస్తము, శక్తి ఆ దేశమునకు ఇంకా బలముగా, ఆశ్రయముగా ఉండుటచేతనే.

**నాకు ప్రియమైన యవ్వనస్థులారా! సాతాను మిమ్ములను పడద్రోసి, నష్టమును కలుగజేయుటకు పాపము, సొమ్మసిల్లుట, ఓటమి వంటి ఎన్నో అగ్నిఅస్త్రములను సంధించినను, Iron Dome కన్నా రక్షణగా దేవుని ప్రసన్నత మిమ్ములను కాపాడుటకు, 2023వ సంవత్సరము మొత్తము, కీడు దరిచేరకుండా కాపాడినదాని వలె ఈ సంవత్సరము కూడా ప్రభువు మిమ్ములను అన్ని కీడులనుండి తొలగించి కాపాడును. ఇంకా వెలకట్టలేని మీ యొక్క ప్రాణమును కాయునట్లుగా వాగ్దానము చేసియున్నారు.**

**నేటికి సాతానైనవాడు అన్ని వైపులనుండి మిమ్ములను చుట్టుముట్టి దండు దిగి ప్రారంభించినను, ప్రభువుయొక్క కాపుదల మీకు నిశ్చయముగా కలదు "నేను నీ ప్రాణమును కాపాడెదను" అని ప్రభువు వాగ్దానము చేసియున్నారు. కాబట్టి ఉజ్జీవపు పనిని నెరవేర్చుటకు మీ ప్రాంతములో క్రొత్త బలముతో పనిచేయండి! దేవుడు ఆశ్రయముగా, పెద్ద కాపుదలగా మీతో ఉండి, అన్ని కీడులను తొలగించి కాపాడును!**

క్రీస్తు పరిచర్యలో
అవినాష్



# ఆహ్వానమున్నందువల నశించి పోలేదు!




రోమన్ క్యాథలిక్ కుటుంబములో జన్మించి, 9 వ వయస్సులో సంగీతము మీద గల ఇష్టముతో యేసయ్యను అంగీకరించి, 10 ఏండ్ల వయస్సున్నప్పుడు అభిషేకము చేయబడి, సంపూర్ణ సమయ సేవకునిగా ఆహ్వానమును పొందుకొని నేడు అద్భుతమైన పాటల ద్వారా అనేక యవ్వనస్థులను దేవుని వైపునకు త్రిప్పుకొనుచున్నటువంటి యవ్వన బోధకుడు, ఆరాధన వీరుడు సహో. రంజిత్ జెబా గారిని దేవుడు ఎలా తెలుసుకున్నారు అనునది ఈ బేటి ద్వారా ఆయనే మనతో పంచుకొనబోవుచున్నాడు....

బిల్లి: హలో అన్న..... ఎలా ఉన్నారు?

**రంజిత్ జెబ: దేవుని కృపలో నేను బాగా ఉన్నాను.**

బిల్లి: మా యవ్వనస్థుల ప్రపంచము చదువరుల తరపున పరిచయము చేయుటలో మిక్కిలి సంతోషము...

**రంజిత్ జెబ: కృతజ్ఞతలు! నాకు కూడా మీతో నా యొక్క సాక్ష్యమును పంచుకొనుటలో మిక్కిలి సంతోషము.**


బిల్లి: సరే అన్న... మీయొక్క బేటికొరకు అందరు వేచియున్నారు... రండి అన్న. కార్యక్రమమునకు వెళదాము...

**రంజిత్ జెబ: ఒకే వెళదాము.**

బిల్లి: మీ యొక్క కుటుంబము గురించి చిన్ననాటితనము గురించి చెప్పండి?

**రంజిత్ జెబ:** తేనీ జిల్లాలో గల ఉద్దం పాళ్యములో ఒక పారంపర్యముగా రోమన్ క్యాథలిక్ కుటుంబములో జన్మించి భక్తితో పెంచబడ్డాను. నా యొక్క తండ్రిగారు electricianగా ఉన్నారు. అమ్మగారు గృహిణి, నాకు ఒక అక్క ఉన్నారు. నేను 8వ తరగతి వరకు ఉద్దంపాళ్యములో గల ఒక పాఠశాలలో చదివాను. 9వ తరగతి మొదలుకొని 12 వ తరగతి వరకు నయ్యాండిపట్టి అనబడే గ్రామములో గల ఒక పాఠశాలలో చదివాను. నా యొక్క తాతాగారు, నాన్నగారు, చిన్నాన్నా అందరు రోమన్ క్యాథలిక్ సంఘమునకు వైరాక్యముతో వెళ్లేవారు. వారే సంఘపు Choir-లో హార్మోనియమును వాయించెదరు. అటువంటి ఒక క్యాథలిక్ సాంప్రదాయ పద్ధతిలోనే నా యొక్క కుటుంబము ఉన్నింది. నా యొక్క అమ్మ కేరళకు చెందినవారు. వారు ఆత్మీయమైనటువంటి ఆలయమునకు వెళ్ళి రక్షణయొక్క అనుభవమును పొందుకొన్నారు. చిన్న వయస్సులో మా యొక్క ఇంటికి దగ్గరలో Sunday school జరుపబడేది. అందుకు మమ్ములను తీసుకొని వెళ్లి పాలుపంచుకొనునట్లు చేసేవారు. మా యొక్క ఊరిలో జరుపబడే కూడిక కూటములలో, యవ్వనస్థుల కూడికలకు నా యొక్క తండ్రిగారి వద్ద అనుమతి తీసుకొని పంపేవారు. అక్కడ జరుపబడే ఆరాధనను చూసేటప్పుడు నాకు అందులో మిక్కిలి ఇష్టము కలుగుటకు ప్రారంభించింది. కాని ప్రతి ఆదివారము మేము రోమన్ క్యాథలిక్ ఆలయమునకు మాత్రమే వెళ్లవలయును అనుటలో నా తండ్రిగారు చాలా ధృఢముగా ఉన్నారు.





**బిల్లీ:** సరి... క్యాథలిక్ కుటుంబములో పుట్టి పెరిగి మీరు యేసును ఎలా తెలుసుకున్నారు?

**రంజిత్ జెబ:** నేను చిన్నవయస్సులో ఉన్నప్పుడు నా యొక్క పిన్నిగారు ఆత్మీయ సంఘమునకు వెళ్లేవారు. నేను క్యాథలిక్ సంఘమును కలుసుకొని, నా యొక్క పిన్నితో ఆత్మీయ సంఘమునకు వెళ్లుటకు ప్రారంభించాను. ఆ సంఘమునకు బోధకుడు గిట్టార్ వాయించి పాటలను పాడేవారు. నాకు చిన్ననాటినుండే గిట్టార్ మీద ఎక్కువ మక్కువ ఉండేది, క్యాథలిక్ సంఘములో జరిపే ఆరాధనలో నాకు పెద్ద పాలుపంపులు ఏమి లేదు. నా యొక్క తండ్రిగారి బలవంతముచేతనే నేను ఆ సంఘమునకు వెళ్లాను. నా యొక్క తల్లిగారు తండ్రిగారికి తెలియకుండా పిన్నిగారితో పంపేవారు. వెళ్లేకొద్ది నాకు గిట్టార్ మీద ఎక్కువ అలవాటు ఏర్పడినది. అక్కడున్న సంగీత పరికరములను చూసినప్పుడు, ఈ సంగీత పరికరములను ఎలాగైన దానిని వాయించవలెను అని కోరిక ఉండేది. కాని ఆ రోజులలో దానిని కొనుటకో, అభ్యసించుటకో అవకాశములేని ఒక పరిస్థితిలో ఉన్నాను.


**బిల్లీ:** Super... పిన్నితో కూడ వెళ్లుటకు ప్రారంభించిన మీకు సంగీతము మీద కోరిక ఉండినది... నేర్చుకొన్నారా?

**రంజిత్ జెబ:** నేను, మా పిన్నిగారు మరియు అమ్మగారు ఉపవాస ప్రార్థనలో కలుసుకొనేవారము. ఇందువల్ల మా ఇంటిలో భయంకరమైన జగడము జరుగును. మా తల్లిదండ్రుల మధ్య జగడములు జరుగుట నేను నా అక్కగారు భయముతో చూస్తు ఉండేవారము. కొన్ని సమయములలో నాకు దెబ్బ తగిలేది. దెబ్బ తిన్నాక కూడా తరువాత వారము నేను పిన్నితో ఆలయమునకు వెళ్లేవాడిని. నాకు గిట్టార్ మీద ఉన్న కోరికతో దెబ్బలు తింటూ ప్రతివారము వెళ్లేవాడిని. Sunday schoolలో నేర్పించు వాక్యములను నా యొక్క హృదయములో లోతుగా నాటబడినది. ఇవ్వంతా నేను ఆత్మీయ జీవితములో ఎదుగుటకు ఎక్కువ కారణముగా ఉండెను.

చిన్ననాటినుండే నా యొక్క కోరికగా ఉండేది. ఎవరైన "చదివి ముగించి ఏమి కావాలనుకుంటున్నావు" అని అడుగునప్పుడు "పాస్టర్ కాబోవుచున్నాను" అని చెప్పేవాడిని. 9వ తరగతి వరకు సమస్యలు, పోరాటములతో మాత్రమే నేను ఆలయమునకు వెళ్లేవాడిని. దానితో పాటు సంగీతము మీద కోరిక పెరిగినది. వీడిని ఎలా కొట్టినను, తిట్టినను మన పారంపర్యమునకు రాడు అని తెలుసుకొని నా తండ్రిగారు మౌనముగా నన్ను వదిలివేశారు. దానికి తరువాత ఆ సంఘమునకు వెళ్లుటకు ప్రారంభించాను.

**బిల్లీ:** ఒకే... సంగీతము మీద కోరిక ఉండుటను ఎలా తెలుసుకున్నారు?

**రంజిత్ జెబ:** నేను 4వ తరగతి చదువుచున్నప్పుడు ఒక సారి పాస్టరు గిట్టారును వదిలి వెళ్లినప్పుడు నేను గిట్టారును తాకి చూడవలెనని ఆశపడి అందులో నా చేతులుంచినప్పుడు అందమైన శబ్దము వచ్చినది. దీనిని చూసిన నా "పాస్టర్ గారు నీకు గిట్టార్ చదువుటకు కోరికనా" అని అడిగి 3 chords మాత్రము నేర్పించారు. దాని తరువాత నేనే పేపరులో diagram గీసుకొని వెళ్లి ఆయనవద్ద అడిగి గిట్టారును వాయించుట నేర్పించమని అడిగాను. కాని నేను గిట్టార్ కొనుటకు డబ్బులులేవు. కొంచెము రోజులకు తరువాత పాస్టర్ గారు గిట్టారును నా వద్ద ఇచ్చి తెలిసినదానిని వాయించు అని అన్నారు. నేను దానిని వాయించిన కొలది దేవుడు జ్ఞానమును అనుగ్రహించారు. నేను ఒక గిట్టారును కొనవలెను, ఇంటిలో వాయించవలెను అన్నటువంటి కోరిక నాలో ఉండేది. కాని అంత డబ్బులు లేనందున నేనే ఒక అట్టపెట్టెను తీసుకొని దానిని గిట్టార్ లాగా చేసి అక్కగారి తలకు వేయుటకు ఉపయోగించు rubber bandను stringగా చేసి వాయించేవాడిని. ఇది నా





చిన్ననాటి అల్లరిపనిగా ఉండేది.

**బిల్లి:** ఒకే.... మీకు సంగీతము మీద ఉన్నటువంటి కోరికను మా ద్వారా అర్థము చేసుకొనుటకు అవుచున్నది... ఇంకా దేవునికి మీకు గల సంబంధము ఎలా ఉండినది?

**రంజిత్ జెబ:** నేను 5వ తరగతి చదువుచున్నప్పుడు ఒక సంపూర్ణ రాత్రి ప్రార్థనకు నా యొక్క పిన్నిగారితో వెళ్లియున్నాను. అపుడు అభిషేకమును పొందుకొనుటకు కోరిక కలిగినవారిని ముందుకు ఆహ్వానించారు. నేను కూడ ముందుకు వెళ్లి నిలబడినప్పుడు, నా యొక్క భాషలు మారుటకు ప్రారంభించబడుట నా వల్ల గ్రహించుటకు అయ్యింది. బోధకుడు నా యొక్క తలమీద చేతులుంచి ప్రార్థించినప్పుడు నాలో ఒక ప్రకాశము కలిగినదానిని గ్రహించాను. అప్పుడు నేను అభిషేకమును పొందుకొన్నాను. చిన్ననాటినుండి నాకు జలుబు ప్రభావము ఎక్కువగా ఉండేది. రాత్రి పగలనక ఆసుపత్రికి తీసుకొని వెళ్లేవారు. అభిషేకమును పొందుకొనిన తరువాత ఆ యొక్క వ్యాధి నన్ను వదిలి పూర్తిగా తొలగి పోయినది. నా యొక్క బోధకునితో Carol rounds వెళ్లునప్పుడంతా నా కన్న పెద్ద గిట్టారును మోసుకొని వెళ్లేవాడిని. నా యొక్క బోధకుడు గ్రామములలో పరిచర్యకొరకు వెళ్లునప్పుడు నేను ఆయనతో వెళ్లునప్పుడంతా గిట్టార్, speaker box వంటి Instruments అన్నింటిని నేనే తీసుకొని వెళ్లేవాడిని. నేను 11వ తరగతి చదువుచున్నప్పుడు Keyboard వాయించుటకు దేవుడు కృపను అనుగ్రహించారు. నేను ఎవరివద్దను వెళ్ళి నేర్చుకొనలేదు. నాయొక్క కోరికచేత గిట్టార్, keyboard రెండింటిని నేర్చుకొన్నాను. ఆ యొక్క లేత ప్రాయములో యేసయ్య కొరకు ఏదైనను చెయ్యవలెను, అదిమాత్రమే కాకుండా సంగీతము మీద నాకున్నటువంటి కోరికచేత ఏదీ పెద్దదిగా కనిపించలేదు. ఇంకా 12వ తరగతి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాను. నా యొక్క సంగీత ప్రయాణము విజయముతో కొనసాగుతూ వచ్చినది.

**బిల్లి:** ఒకే... 12వ తరగతి చదివి ముగించి చదువును కొనసాగించారా? లేదా సంగీత ప్రయాణమును కొనసాగించారా?

**రంజిత్ జెబ:** 12వ తరగతి ముగించిన తరువాత తిరుచ్చిలో గల ఒక కళాశాలలో BCA మరియు MCA 6 సంవత్సరములు చదివాను. తిరుచ్చిలో నేను చదువుచున్నప్పుడు, చాలా ప్రాంతములలో మ్యూజిక్ వాయించుటకు అవకాశము లభించింది. చదువుకుంటూనే వచ్చిన అవకాశములను సద్వినియోగము చేసుకున్నాను. నేను MCA చదువుచున్నప్పుడు చాలా స్థలములలో మ్యూజిక్ చేసి పాడుటకు, మ్యూజిక్ వాయించుటకు దేవుడు కృపను అనుగ్రహించారు. కళాశాలలో మ్యూజిక్ తెలిసిన మంచి స్నేహితులు ఉండేవారు. వారు నాకు చాలా విషయాలను నేర్పించారు. ఆ రోజులలో నాకు ఎటువంటి అవకాశము లభించినను అక్కడ పాడి ఆరాధించేవాడిని, మేడ మీద మాత్రమే ఆరాధించాలి అని తలంచేవాడిని కాను. నాకు అప్పుడు ప్రభువును ఆరాధించుచుండుట చాలా ఇష్టము. నా యొక్క చదువు ఒక వైపు ఉండిన కూడా, మరోవైపు దేవుని రాజ్యమును తదుపరిగా ఉండెను. నా యొక్క కళాశాల చదువును 6 సంవత్సరములు చక్కగా చదివి





ముగించి, ఉద్యోగము కొరకు ప్రయత్నములు చేసినప్పుడు ఒక కంపెనిలో ఉద్యోగ అవకాశము దొరికి చెన్నైకి వెళ్లాను. మంచి జీతముతో 5 సంవత్సరములు ఉద్యోగమును చేసాను. శనివారము, ఆదివారము రోజులలో అనేక స్థలములలో వెళ్లి ఆరాధనను జరిపించుటకు దేవుడు కృపను అనుగ్రహించారు.

**బిల్లీ:** అద్భుతము మంచి జీతముతో ఉద్యోగమును చేసిన మీకు పరిచర్య ఆహ్వానము ఎలా లభించింది? ఎప్పుడూ పూర్తి సమయము పరిచర్యను చేసారు?

**రంజిత్ జెబ:** 2018వ సంవత్సరము జనవరి నెల 22వ తేదీ నాకు వివాహము జరిగినది. నా భార్య పేరు సెల్వి. వారు ఆత్మీయమైనటువంటి క్రైస్తవులు. వివాహము జరిగిన మేము చెన్నైలో ఉండేవారము. నాకు ఒక కుమార్తె కలదు. వివాహము జరిగిన తరువాత 6 నెలలు అదే ఉద్యోగమును కొనసాగించుచు వచ్చాను. 6 నెలల తరువాత దేవుడు పూర్తి సమయము పరిచర్యకొరకు నన్ను ఆహ్వానించారు. దేవుని యొక్క ఆహ్వానమును గురించి నా కుటుంబీకులకు తెలిపినప్పుడు, వివాహము జరిగి ఆరు నెలలోనే పూర్తి సమయ పరిచర్యకొరకు వచ్చుటకు వారు అంగీకరించ లేక పోయారు. నాకు ఎక్కువ అప్పులు ఉండినందువలన నేను, "ప్రభువా పరిచర్యకు నేను రాలేను, అప్పులను తీర్చుటకు ఇంకా ఎక్కువ జీతముతో మంచి ఒక ఉద్యోగము కావలెను" అని ప్రార్థించాను. ప్రభువును నమ్ముటకు వదిలి జీతపు డబ్బులను నమ్ముటకు ప్రారంభించాను. నా కుటుంబ పరిస్థితి అలా ఉండినందువలన పరిచర్యకొరకు రాను అని మొండిగా ఉన్నాను. ఒక వైపు దేవుని యొక్క ఆహ్వానము, మరోవైపు కుటుంబ పరిస్థితి. దేవుడిని వదిలి కొంచెము తడబడుటకు ప్రారంభించాను. నా అమ్మగారు బాగా ప్రార్థించే విశ్వసించే తల్లిగారే, కాని అప్పుల సమస్యలు కుటుంబ పరిస్థితుల నిమిత్తము నన్ను పూర్తి సమయము పరిచర్యకొరకు నిరాకరించారు. చివరిగా వేరే కంపెనీలో ఉద్యోగమునకు చేరాను. అక్కడ నాకు వ్యతిరేకముగా పలు సమస్యలు వచ్చినవి. అప్పుడే ప్రభువు యొక్క చిత్తమునకు అప్పగించుకొని ప్రార్థించి నా ఉద్యోగమును రాజీనామా చేసి పూర్తి సమయము పరిచర్యకొరకు అప్పగించుకొన్నాను. 2019వ సంవత్సరము మొదలుకొని పూర్తి సమయముగా ప్రభువుకొరకు పరిచర్య చేయుట ప్రారంభించాను. ఇంటి నుండి భయంకరమైన సమస్యలు కలుగుటకు ప్రారంభించినవి. పరిచర్య ప్రారంభ రోజులలో ఇంటికి ప్రతినెల డబ్బును పంపుటకు కుదరలేదు.

**బిల్లీ:** సరి... పరిచర్యకొరకు వచ్చారు.... పరిచర్యను చక్కగా చేయుటకు వీలు పడినదా?

**రంజిత్ జెబ:** లేదు... ఎక్కువమంది సేవకులు నాకు వ్యతిరేకముగా లేచారు. నన్ను ప్రార్థనలో నడిపించిన నా యొక్క తల్లిగారు నాకు వ్యతిరేకముగా లేచారు. అప్పుడు కూడా ప్రభువు నన్ను వదిలివేయండి, ఎక్కువ మంది బోధకులు కలరు వారిద్వారా చేయ్యండి, నేను మరల అదే ఉద్యోగమునకు వెళ్లెదను, మంచి జీతపు డబ్బులకొరకు ఒక ఉద్యోగమును దయచేయండి అని ప్రార్థించాను. అప్పుడు "దేశములో యవ్వనస్థులు నశించుచున్నారు, దేశము నశించిపోవుచున్నది" అని ప్రభువు ఆయన యొక్క మనసులోని అంతరంగమును నాతో మాట్లాడారు. పాటల ద్వారా దేవుడు నాకు మాటలను ఇచ్చి ఆదరించారు. దేవుడు నాకు చాలా పాటలను అనుగ్రహించారు. దానినంతా వ్రాసి యుంచియున్నాను. పరిచర్య బాటలో సొమ్మసిల్లి పోయి యున్నప్పుడు నమ్మదగినవాడివి ఒకరే కదా" అన్నటువంటి పాటను అనుగ్రహించి నన్ను నడిపించారు. 2017వ సంవత్సరము మొట్టమొదటిసారిగా "నిసి" అనబడే C.D విడుదల



చేయుటకు దేవుడు కృపను దయచేసారు. దేవుడు పరిచర్యలో ప్రతి అడుగును హెచ్చించుటకు ప్రారంభించారు. పలు ప్రాంతములనుండి ఆహ్వానములు వచ్చినవి. ఎవరెవరినంతా, అందరినంతా దూరమునుండి చూచుచున్నానో వారితో కలిసి దేవుడిని ఆరాధించుటకును, దేవుని యొక్క మాటలను ప్రసంగించుటకును దేవుడు అనుకూలమైన ద్వారమును తెరచి ఇచ్చారు. ఇప్పుడు దేవుడు పలు దేశములకు తీసుకొని వెళ్లుచున్నాడు. నాడు దేవుని యొక్క ప్రణాళికకు అప్పగించుకున్నప్పుడు సమస్యలు, ఉపద్రవములు విస్తారముగా వచ్చినవి. నేడు అన్ని అప్పులను తీర్చి ఆశీర్వదముగా ఉంచియున్నారు. నేను దేవుని యొక్క ఆహ్వానమును వదిలి ఇహ లోక ఉద్యోగమును వెళ్లియుండినట్లయితే కూడ నేటికి నా ద్వారా ఆ యొక్క అప్పులను తీర్చుటకు వీలుపడేది కాదు. మనయొక్క దేవుని ద్వారా అన్ని కలుగును.

**బిల్లి:** యవ్వనస్థులకు మీరు ఏమి చెప్పదలచుకున్నారు?

**రంజిత్ జెబ:** ఆహ్వానించినవాడు నిజమైనవాడు. యోసేపు చిన్నప్పుడు చూచిన దర్శనము, అందరియొక్క పనలు వంగి నిలబడునప్పుడు ఇతని యొక్క పన మాత్రము నిటారుగా నిలిచినది. దేవుడు దర్శనమును అనుగ్రహించినట్లయితే ఖచ్చితముగా నెరవేర్చును. ఎవరిని సిగ్గుపరచరు. ఏ మనిషినైనను హెచ్చించుటకు సత్కరించుటకును దేవుని ద్వారా అవుతుంది. ఎటువంటి పరిస్థితి అయినను దేవుని ప్రసన్నత నుండి అతడిని మాత్రము హెచ్చించి, ఆయనను మాత్రము మహిమపరచుటకు మీరు నేర్చుకొనినట్లయితే అభివృద్ధిని, ఆశీర్వాదములను మనము నశించిపోవలసినటువంటి అవసరములేదు. దేవుడు వాటిని మనవద్దకు వెదకి వచ్చునట్లుచేయును. దేవుడిని ఆనుకొని జీవించుటకు ప్రారంభించినట్లయితే ఎటువంటి పరిస్థితిలో ఉండిన కూడ మిమ్ములను హెచ్చించి అందముగా చేసి గొప్పచేయుటకు దేవుడు నిజమైనవాడుగా ఉన్నారు.



**బిల్లి: ఆహ్వానించినవాడు నిజమైనవాడు. యోసేపు చిన్నప్పుడు చూచిన దర్శనము, అందరియొక్క పనలు వంగి నిలబడునప్పుడు ఇతని యొక్క పన మాత్రము నిటారుగా నిలిచినది. దేవుడు దర్శనమును అనుగ్రహించినట్లయితే ఖచ్చితముగా నెరవేర్చును. ఎవరిని సిగ్గుపరచరు. ఏ మనిషినైనను హెచ్చించుటకు సత్కరించుటకును దేవుని ద్వారా అవుతుంది. ఎటువంటి పరిస్థితి అయినను దేవుని ప్రసన్నత నుండి అతడిని మాత్రము హెచ్చించి, ఆయనను మాత్రము మహిమపరచుటకు మీరు నేర్చుకొనినట్లయితే అభివృద్ధిని, ఆశీర్వాదములను మనము నశించిపోవలసినటువంటి అవసరములేదు. దేవుడు వాటిని మనవద్దకు వెదకి వచ్చునట్లుచేయును. దేవుడిని ఆనుకొని జీవించుటకు ప్రారంభించినట్లయితే ఎటువంటి పరిస్థితిలో ఉండిన కూడ మిమ్ములను హెచ్చించి అందముగా చేసి గొప్పచేయుటకు దేవుడు నిజమైనవాడుగా ఉన్నారు.**



## గణతంత్రము అనగా ఏమి?

ప్రజలచేత ప్రజల కొరకు అధికారులను ఎన్నిక చేయు హక్కును కలిగినయున్న వ్యవస్థను "ప్రజాస్వామ్యము" (Democracy) అని పిలువబడును.

ప్రజలద్వారా ఎన్నికొనబడిన ప్రజాప్రతినిధులు అధికారములో ఉండే ప్రభుత్వ వ్యవస్థ "గణతంత్రము" (Republic) అనబడును.

### గణతంత్ర దినోత్సవము అనగా ఏమి? గణతంత్ర దినోత్సవము ఎందుకు జరుపబడుచున్నది?

ఇండియా రాజ్యాంగ చట్టము అమలు చేయబడిన రోజు గణతంత్ర దినోత్సవము అనబడుచున్నది.


ఇండియా రాజ్యాంగ చట్టము అనునది ఇండియా యొక్క పాలన నిర్వాహణకొరకైన విధములను కలిగిన పత్రము అవుతుంది. దానికి ముందు బ్రిటీష్ కాలములో ఇండియా ప్రభుత్వ చట్టము, 1935 (Government of India Act, 1935) ఈ అర్హతను కలిగియుండేది.

# యవ్వనస్తుల ప్రపంచం

## నూతన సంవత్సరపు పరిచర్య





యవ్వనస్థుల ప్రపంచం నెలవారి పత్రికను **2009**వ సంవత్సరము జూన్ మొదలుకొని, తమిళ భాషలో ప్రతినెల **14** వేల ప్రతులను ముద్రించి, తమిళనాడు మాత్రమేకాకుండా ఇండియా మరియు ఇతర దేశములలో గల యవ్వనస్థులకు ఉపయోగపడేవిధముగా, ఆంగ్ల పత్రిక, **2014**వ సంవత్సరము, ఏప్రిల్ నెల నుండి పంపిణీచేయబడుచున్నది. మళయాళము మాట్లాడు యవ్వనస్థులకొరకు మళయాళ భాషలో, **2023**వ సంవత్సరము ఆగష్టు నెల మొదలుకొని పంపబడుచున్నది. హిందీ, తెలుగు మరియు కన్నడ భాషలలో పత్రికలు మనయొక్క వెబ్ సైటులో **(www.jesusredeems.com)** పొందుపరచబడుచున్ననవి చేయబడుచున్నది.

యవ్వనస్థులకొరకు ప్రత్యేకముగా ప్రతినెల 6 భాషలలో, ఒక్కొక్క శీర్షికలలో విడుదలచేయబడి పంపిణీచేయబడు ఈ యవ్వనస్థుల ప్రపంచం పత్రిక ద్వారా, వేలకొలది యవ్వనస్థులు లబ్దిపొంది ప్రభువునందు బలముపొందుకొనుచు వచ్చుచున్నారు.









# కీడు తొలగించును!



నాకు ప్రియమైన యవ్వన పిల్లలారా, ప్రభువు ఈ నూతన సంవత్సరములోను మీకు వాగ్దానము చేసి, మిమ్ములను ఆశీర్వదించి బలపరచుటకు కోరుచున్నాడు. ఈ సంవత్సరపు వాగ్దానము ఏమనగా "ఏ అపాయమును రాకుండా యెహోవా నిన్ను కాపాడును" అనునదే. అనగా నా కుమా(రుడా)ర్తె, "నీవు భయపడకుము! కలతచెందకుము! నేను నిన్ను కాపాడుకొనుచున్న దేవుడిని!" (కీర్తనలు 121:7) అని మీకు ఆయన వాగ్దానము చేయుచున్నాడు.

నేడు ఈ వాగ్దానమును చూడండి! ఒక వైపు తుపాను, వరద, మంచు, నిప్పు మరియు సముద్రపు ఉప్పొంగుదల వంటి ప్రకృతిద్వారా కలిగే ఆపదలు! మరోవైపు, వినోదముగా రోగ క్రిములచేత, మరణకరమైన రోగములచేత కలిగే ప్రభావములు మనుష్యులను కలత చెందునట్లుచేయుచున్నది! మరో వైపు, కరువు! దానివల్ల ప్రజలయొక్క జీవనాదారము బాధించబడు ఒక పరిస్థితి. ఇటువంటి పలువిధములైనటువంటి పరిస్థితులు మనుష్యుల కొరకే భయమును, కలతను తీసుకొని వచ్చుచున్నదానిని మనము చూడగలుగుచున్నాము.

ఒక వేళ నేటి రోజులలో మీరు కూడ, అటువంటి ఒక పరిస్థితిలో మధ్యలో గడుపుతూ ఉండవచ్చును! కాని, మీ మీద ఒక బాధ్యత కలిగిన దేవుడైన ప్రభువు మిమ్ములను చూసి, నా కుమా(రుడా)ర్తె, "నీవు భయపడకుము! కలతచెందకుము! ఎటువంటి పరిస్థితిలోను నేను నిన్ను కాపాడి నడిపించెదను" అని మీకు వాగ్దానము చేయుచున్నాడు. మనుష్యులు మనకు వ్యతిరేకముగా పలు కార్యములను చేసి, కీడులను కలుగజేసే పలురకాలైన పరిస్థితులు ఉండినను, ప్రభువు నేడు మిమ్ములను కాపాడబోవుచున్నట్లుగా వాగ్దానము చేయుచున్నాడు. ఆయన వాగ్దానము చేసినట్లయితే, ఖచ్చితముగా నెరవేర్చును! మన యొక్క దినచర్య జీవితములో దేవుడు మనలను కాపాడుచున్న విధములను గురించి మనము ధ్యానించుదాము.

## ఆత్మను కాపాడును!

ఆయన (ప్రభువు) నీ ప్రాణమును కాపాడును." (కీర్తనలు 121:7) ఇదే ప్రభువు మనకు చేసే మొదటి కార్యము! మనయొక్క జివితములో, 'వ్యాధులు', 'పోగొట్టుకొనుట', 'కరువులు', 'తెగుళ్లు' అని, అనేకరకాలైనటు ఆపదలు కలుగుట సహజమే. కాని మనలో ఒక ఆత్మ జీవించుచున్నది. ఆ ఆత్మే



ప్రభువుతో సంప్రదించుకొని, ఆయన అనుగ్రహించే సమాధానమును, ప్రశాంతతను మనలో కలుగజేయుచున్నది.

ఆ యొక్క ఆత్మలో ఒక దేవుని సమాదానము, సంతోషము ఉంటేనే నిజమైన ఆశీర్వాదము. కాని మోసమైన సాతానైనవాడుమరకచేసి,

ప్రభువును వదిలి మనలను వేరుచేయుటకు ప్రయత్నము చేయును.

అదేమనగా, ఒక మనుష్యుడు పాపములో జీవించునప్పుడు, అతని యొక్క ఆత్మ మరణించి పోవుచున్నది! "పాపము చేయువాడెవడో వాడే మరణము నొందును." (యెహెజ్కేలు 18:4) అని ప్రభువు యొక్క వాక్యము చెప్పుచున్నట్లుగా, ఏ మనుష్యుడైతే పాపమునకు స్థలమును ఇచ్చునో, వానిలో నివసించే ఆత్మ మరణించును. అదేమనగా, శరీరము జీవము కలిగియుండేయుండును. కాని, పాపము నిమిత్తముగా అతని యొక్క ఆత్మ మరణించి పోవును, ప్రభువుకు అతనికి ఉన్న సంబంధము తెగిపోవును. కాబట్టి మనుష్యులు కొన్ని సమయములలో, "మనస్సులో ప్రశాంతత లేకుండా! సమాధానము లేదు! జీవితమే భయముగా ఉన్నది!" అని చెప్పి అంగలార్చుచున్నారు. ఒక మనుష్యుని యొక్క ఆత్మ జీవింపజేసినట్లయితేనే, ప్రభువుతో ఐక్యత పొంది, పాప క్షమాపణ యొక్క సంతోషమును, సమాధానమును అతని ద్వారా గ్రహించుటకు అవుతుంది. కాని, మోసకరమైన సాతానైనటువంటివాడు మన ఆత్మను ఎల్లప్పుడు గురిపెట్టి, దానిలో పాపమును తీసుకొని వచ్చి, ప్రభువును వదిలి మనలను విడదీయుటకు పోరాడును. కాబట్టి, మనయొక్క ఆత్మ కాపాడబడుట మిక్కిలి ముఖ్యము.



నాకు ప్రియమైన యవ్వనస్థులారా, మీ యొక్క ఆత్మను కాపాడుటలోనే మీరు ఎక్కువ శ్రద్ధ చూపవలెను. అందుకు, ప్రతిరోజు పరిశుద్ధ గ్రంథమును చదువి, పరిశుద్ధాత్మలో నింపబడి ప్రార్థించవలెను! ప్రభువు యొక్క వాక్యమును వినవలెను! కారణము, మనలో ఉండే ఆత్మ వెలకట్టలేనిది! ఆ ఆత్మ కాపాడబడవలెను. నేను యవ్వనస్థుడిగా ఉన్న సమయములో, ప్రభువు నన్ను సేవకు పిలిచి, ఉపయోగించుటకు ప్రారంభించిన రోజులలో కొన్ని సంఘములలో, కొన్ని సువార్త కూడికలలో సందేశములు అందించి ముగించిన వెంటనే, కొందరు వచ్చి నన్ను అభినందించేవారు. కాని కొందరు "తమ్ముడు, యవ్వన వయస్సులో ప్రభువు నిన్ను బాగా ఉపయోగించుచున్నారు! కాని, అంతము వరకు నిలిచి యుండవలెను?" అని చెప్పేసి వెళ్లేవారు. ఇటువంటి మాటలను మరల మరల వినుట సంభవించినప్పుడు, అంతమువరకు నిలిచియుండలేక పడుపోయి, ప్రభువును వదిలి వెనుతిరిగి వెళ్లిపోయెదనా?" అని నాలో ఒక అనుమానము, భయము వచ్చింది. ఆ సమయములో, కొంతమంది దేవుని సేవకులు దేవుడిని వదిలి వెనుకకు మళ్లిన సంఘటనలను నేను వినినప్పుడు, నాలో ఇంకా భయము ఎక్కువయ్యింది. నా మనస్సులో ఆ తాకిడి ఉంటూనే ఉండేది. అది సాతాను ద్వారా కలిగిన తాకిడి! అని. ఆ రోజులలో నాకు తెలియలేదు. దాని ద్వారా నా యొక్క ఆత్మీయ జీవితములో ఒక పెద్ద పోరాటము! దీనిని ఎవరి వద్దను చెప్పుకోలేకుండా నాలో ఒక కలత ఉండేది.

ఆ సమయమునందు ఒకరోజు, ఒక పట్టణములో పరిచర్యను ముగించి ఊరికి తిరిగి వచ్చేటప్పుడు, ఒక వయస్సు పైబడిన తండ్రిగారు నా వద్దకు వచ్చి తన కుడిచేతిని నా భుజముపైన ఉంచి, తమ్ముడు, "నాడు యోసేపును కాపాడిన ప్రభువు, ఈ యవ్వన రోజులలో ఆయన కొరకు పరిచర్య చేసే నిన్ను కూడా ఆయన కొరకు కాపాడును." అని చెప్పి, వెళ్లుతూనే ఉన్నారు. అంతే! ఆ మాటలు నాలో ఒక విశ్వాసమును, ధైర్యమును ఇచ్చింది. యోసేపును పాపములోనికి త్రోసివేయునట్లు, ఆయన నివసించిన స్థలములోనే సాతానైనవాడు ఒక శోధన తీసుకొనివచ్చాడు. కాని, ప్రభువు ఆయనను కాపాడుకొన్నాడు. అంతవరకు నేను, "యోసేపు ఆ పాపమును వదిలి తప్పించుకొని, తనను పరిశుద్ధముగా కాపాడుకొన్నందువల్లనే, ప్రభువు ఆయనతో కూడ ఉన్నారు." అని నేను తలంచుకొన్నాను. కాని, ఆ తండ్రిగారు ఆ మాటలను వినిన తరువాత, నేను పరిశుద్ధ గ్రంథమును తీసుకొని చదివినప్పుడు దేవుడు నాతో సత్యమును గ్రహింపజేశారు, అనగా, కుమారుడా "యోసేపు పాపమునకు తప్పించుకొని పరిగెత్తినందువలన కాదు;

నేను అతనితో కూడా ఉన్నందువల్లనే ఆయన ఆ పాపమునందు పడిపోకుండా తప్పించుకొని పారిపోయాడు. యోసేపును నేను కాపాడినట్లుగానే నిన్ను కూడా కాపాడెదను" అని చెప్పి, నన్ను ఉజ్జీవింపజేశారు. 45 సంవత్సరములు గడచిపోయింది! ఎన్నో శోధనలు, పోరాటములు, నన్ను విమర్శించి, క్రింద పడద్రోయునట్లుగా, సాతాను యొక్క ఎన్నో తంత్రములను అన్నింటినుండి ఇంతవరకు కాచి కాపాడిన ప్రభువు, అంతమువరకు నన్ను కాచి నడిపించును అని నేను విశ్వసించుచున్నాను. ఎందుకనగా, నా ఆత్మను కాపాడి నడిపించువారు ప్రభువు.

నాకు ప్రియమైన యవ్వన కుమారుడా, కుమార్తె!, ఆయన చేతులలో మనలను అప్పగించుకొనుటే, మనయొక్క పని! మనలను కాపాడి నడిపించుట, ఆయన యొక్క పని!



## రాకపోకలయందు కాపాడును!

**"ఇది మొదలుకొని నిరంతరము నీ రాకపోకలయందు యెహోవా నిన్ను కాపాడును" (కీర్తనలు 121:8).**

ప్రభువు మనయొక్క ఆత్మను మాత్రమే కాదు, "నీ రాకపోకలయందు నేను కాపాడెదను." అని మనకు వాగ్దానము చేయుచున్నారు. నేడు మనమందరము, 'రైలు', 'బస్సు', 'వ్యాను', 'కారు', 'బైక్', 'సైకిల్', 'విమానము' అని, ఏదో విధముగా ప్రయాణము చేయుచున్నాము. ప్రయాణములలో ఎన్నో ఆపదలు, విపత్తులు జరిగే వార్తలు ప్రతిరోజు మనము వింటూనే ఉన్నాము. అలాగైతే, మనయొక్క ప్రయాణములో మనము భద్రత అవసరము.

నా పరిచర్య ప్రారంభ రోజులలో, ఒక రోజు పరిచర్య నిమిత్తముగా నేను నాలుమావడినుండి, తిరునల్వేలికి కారులో వెళ్ళుచున్నప్పుడు. డ్రైవరు కారును నడిపించుచున్నప్పుడు, నేను వెనుక సీటులో వంగి కూర్చొని, ప్రార్థించుటకు ప్రజలు పంపిన ఉత్తరములను మరియు ప్రార్థన విన్నపములను చదివి, ప్రార్థిస్తూ ఉన్నాను. నేను ఎక్కువ సేపు వంగుకొని ఉండినందువలన, నా యొక్క వీపు భాగములో నొప్పి ప్రారంభమయ్యింది. వెంటనే నేను కొంచెము దూరములో ఎత్తి చూసినప్పుడు, రోడ్డులో ఎడమ వైపు వెళ్లవలసిన కారు, కట్టడి కోల్పోయి కుడివైపునకు వెళ్ళుచున్నది. ఎదురుగా ఒక బస్సు వేగముగా వచ్చుచున్నది. వెంటనే నేను, "ఏమి ఇది? తప్పుడు మార్గములో కారు వెళ్లుచున్నదే! అని ఆలోచించి డ్రైవరును చూసినప్పుడు, ఆయన నిద్రిస్తున్నారు! "ఎలా ఉంటుంది?" అని కొంచెం ఆలోచించి చూడండి. రెప్పపాటు సమయములో నేను డ్రైవరును తట్టి నిద్రలేపాను. డ్రైవరు వెంటనే తమాయించుకొని, ఎడమ వైపునకు కారును త్రిప్పివేసారు. చూడండి; ఒక క్షణ సమయములో మేము కాపాడబడినాము. లేదంటే, ఆ రోజే నా యొక్క పరుగు ముగిసిపోయేది.

నాకు ప్రియమైన వారలారా, మనలను భద్రముగా నడిపించుకొనిపోయెదరు అని మనము నమ్ముచున్న మనుష్యులు ఒకవేళ నిద్రపోవచ్చును. కాని, "...., ఇశ్రాయేలును (దేవుని యొక్క పిల్లలను) కాపాడువాడు కునుకడు నిద్రపోడు." (కీర్తనలు 121:4) అని పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నది. కాబట్టి, మనయొక్క రాకపోకలను కాపాడువాడు ప్రభువు.

## ఏ అపాయము రాకుండా నిన్ను కాపాడును!

**"ఏ అపాయమును రాకుండ యెహోవా నిన్ను కాపాడును;...." (కీర్తనలు 121:7)**

నాకు ప్రియమైన పిల్లలారా, మనము జీవించే ఈ కాలము, అంత్యకాలము! మన చుట్టు ఎల్లప్పుడు అనేక రకాలైన కీడైన విషయములు జరుగుచున్నవి. మత్తయి 24వ అధ్యాయములో, యేసు క్రీస్తు హెచ్చరించి చెప్పిన అంత్యకాల సూచనలైనటువంటి, 'కరువులు', 'మరణకరమైన రోగములు, 'భూకంపములు',

'సముద్రపు ఉప్పొంగుదల', 'దుష్టులైన మనుష్యుల ద్వారా సంభవించే ఆపదలు', 'దాడులు' వంటివి నేడు ఈ భూమి మీద జరుగుచుండుటను మనము చూచుచున్నాము. ఏ కాలములోనైన లేని స్థాయికి, మనుష్యుల యొక్క విజ్ఞానముచేత తయారు చేయబడుచున్నవి, నేడు మనిషికే ఆపదగా మారియున్నది! రోగము కలుగజేసే క్రిములు తామే సృష్టించి, మనుష్య జాతికి నాశనమును కలుగజేసే దుష్టులైన మనుష్యులు పెరిగి పోయిన కాలము! భయంకరమైన ఆయుధములను తయారు చేయబడి, కొన్ని వేల మైళ్లదూరములో నుండి దేశములను నాశనము చేసే భయంకరమైన కాలము! అదే సమయమునందు, ఆర్థిక సమస్యలు, తెగుళ్ల చేత రోగములు కలిగించే ప్రభావములు, కరువుచేత కలిగే ప్రభావములు, ఏ కాలములోను లేని స్థాయికి చేతబడులు, మంత్రవాదములు దేశములలో విస్తరించియున్నందువలన, సాతానైనవాడు దాగియుండి పలురకాలుగా దాడులను జరుపుచున్నాడు.



"మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు." (1 పేతురు 5:8) అని దేవుని వాక్యము చెప్పుచున్నది. కాని ఆ రోజు తమయొక్క దూతను పంపి, సింహముల యొక్క నోటినుండి దానియేలును కాపాడిన ప్రభువు (దానియేలు 6:22), నేడు తమయొక్క దూతలకు ఆజ్ఞాపించి, మనలను కాపాడి నడిపించుటకు శక్తిమంతుడుగా ఉన్నాడు.

'సునామి' వచ్చిన సమయములో చెన్నైలో జరిగిన ఒక సంఘటనను, ప్రియమైన సహోదరుడు శ్యామ్ జెబదురై గారు, ఒక సారి ఇలా నాతో అన్నారు. నిండు గర్భముతో ఉన్న ఒక సహోదరి, సముద్ర తీరమున చేపల వ్యాపారము చేయుచుండెను. అకస్మాత్తుగా సునామి అల లేచి, తీరమువైపుగా భయంకరముగా వేగముగా బయలుదేరి వచ్చినది. ఆ స్థలములో ఉండిన అందరు తీరమువైపుగా పరిగెత్తినారు. కాని, ఆ సహోదరి నిండు గర్భినిగా ఉండినందువలన, వారి వేగముగా పరిగెత్తలేకపోయారు. ఆ సమయములో ఆ సహోదరి, "యేసయ్య, దీనికి మించి నేను వల్ల పరుగెత్తలేకపోవుచున్నాను. ఈ ఆపదనుండి నన్ను కాపాడండి." అని చెప్పి, ప్రభువును చూసి వేడుకొన్నారు.

అప్పుడు అక్కడ ఒక ఆశ్చర్యకరమైన విషయము ఒకటి జరిగినది. వేగముగా వచ్చిన ఆ సునామి రెండుగా విభజించబడి, ఆ సహోదరి ఉండిన స్థలమునకు రాకుండా, రెండు వైపులా దాటుకొని వెళ్లింది. ఆ సహోదరి భద్రముగా తన ఇంటికి వెళ్ళారు. 'యేసు క్రీస్తు, ఎంత ప్రేమ కలిగినవారు!' అని చూశారా? ప్రకృతికి మించిన అద్భుతమును చేసే ప్రభువు, తమను చూసి పిలిచేవారికి అద్భుతములను చేసి, వారిని కాపాడేవారిగా ఉన్నారు. కాబట్టి, సొమ్మసిల్లి పోకండి! దేవుని యొక్క వాగ్దానమును, శక్తిని విశ్వసించి, మీరు ఒక చిన్న ప్రార్థనను చేసినను, ఆ ప్రార్థనను ఆయన ఘనపరచి, అద్భుతము చెసి, మిమ్ములను కాపాడి నడిపించును.

**నాకు ప్రియమైన యవ్వన కుమారుడా, కుమార్తె! ప్రతిరోజు, అపాయములు, వ్యాధులు, ఆపదలు పెరిగిపోవుచున్న ఈ కాలములో, "ఎటువంటి విధమైన కీడు నిన్ను నష్టపరచకుండా నేను నిన్ను తప్పించి కాపాడెదను" అని ప్రభువు వాగ్దానము చేయుచున్నాడు. ప్రభువు వాగ్దానము చేసినట్లుగానే ఈ సంవత్సరము మొత్తము మీ యొక్క ఆత్మను, మీ రాకపోకలను కాపాడి అన్ని కీడులకు తప్పించి కాపాడును. మీరు యేసుతో ఇంకా దగ్గరగా జీవించుటకు అప్పగించుకొనండి!**




# పాఠశాల కళాశాల కూడికలు !

ప్రతి సంవత్సరము పాఠశాల కళాశాలలోనికి వెళ్లి సువార్తను ప్రకటించి దాని ద్వారా అనేకమైన యవ్వనస్థులను రక్షణలోనికి నడిపించుటకు దేవుడు కృపను అనుగ్రహించుచున్నారు. ఈ సంవత్సరము కూడ తమిళనాడులోని చాలా జిల్లాలలో గల పాఠశాల కళాశాలలోనికి వెళ్లి, చదువును గురించి ఎటువంటి, కోరిక లేకుండా వెళ్లుచున్నటువంటి విద్యార్థినీ విద్యార్థులకు యేసును గురించి ప్రకటించుటతోబాటు, భవిష్యత్తు మరియు చదువును గురించి భయముతో ఉండే విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించి, వారి మనస్సులో గల ఆత్మన్యూనతా భావాలను గురించి, ఆత్మవిశ్వాసాన్ని కలిగించి ప్రేరేపించుటకు దేవుడు కృపను అనుగ్రహించారు. పాఠశాల కళాశాలలో ప్రారంభించబడియున్న ప్రార్థన బృందములలో అనేకులు కలిసి ప్రార్థించుచున్నారు. గడచిన 2023వ సంవత్సరము మాత్రము 45,000 విద్యార్థినీ విద్యార్థులకు సలహాలను అందించి సువార్తను ప్రకటించుటకు దేవుడు కృపను అనుగ్రహించారు.

దేవునికే మహిమ !




























# MOUNT Sinai 2023

యవ్వనస్థులు ఉజ్జీవములో పాలుపంచుకొనునట కొరకును, దేశము కొరకు ప్రార్థించు ప్రార్థనా వీరులుగా మారవలెనని, యేసయ్య వలె తెరచిన వాకిలి వద్ద నిలబడి బ్రతిమాలి ప్రార్థించుటకొరకును యవ్వనస్థులకొరకు నిలబడవలెనన్నటువంటి ఉద్దేశముతో, గడచిన 2010వ సంవత్సరము నుండి "మౌంట్ సీనాయి" అనబడే యవ్వనస్థుల ఒకరోజు ఉపవాస ప్రార్థన జరుపబడుచున్నది. ప్రతిసంవత్సరము దీపావళి రోజున జరుపబడు ఈ యవ్వనస్థుల ఉపవాస కూడికలో కలుసుకొని ప్రార్థించుటకొరకు, వేలకొలది యవ్వనస్థులు భారముతో తరలివచ్చుచున్నారు. గడచిన కొన్ని సంవత్సరములుగా 6 మరియు 7 స్థలములలో జరుపబడిన ఈ ప్రార్థన, గడచిన 2023వ సంవత్సరము నవంబరు 11వ తేదీ ఒకే సమయమందు 36 స్థలములలో జరుపించబడినదానిలో సుమారు 8,326 యవ్వనస్థులు కలిసి ఇండియా దేశముకొరకు, నశించిపోవుచున్న యవ్వనస్థుల యొక్క రక్షణకొరకు తెరచిన వాకిలి వద్ద నిలబడి ప్రార్థించుట కొరకు కృపను అనుగ్రహించారు. 36 స్థలములలో సేవకులను దేవుడు బలముతో ఉపయోగించారు.







# MOUNT Sinai





# యవ్వనస్థుల ఉజ్జీవ సంపూర్ణ రాత్రి ప్రార్థన

ఉజ్జీవమును వ్యాపింపచేయువారు శిబిరములో కలుసుకొన్నటువంటి యవ్వనస్థులు ప్రతి తాలూకాలోను రాత్రి మొత్తము మెలకువగా ఉండి ఉజ్జీవముకొరకు, దేశము యొక్క రక్షణకొరకు ప్రార్థించుచున్నారు.



















# Achievers

## (పరీక్షవ్రాయు విద్యార్థులయొక్క కూడిక)



సువార్తను తీవ్రముగా ప్రకటించు ఆత్మీయ దర్శనములో, యేసయ్యను ఎరుగని యవ్వనస్థులకు, పాఠశాలలు మరియు కళాశాలలకు వెళ్లి యేసయ్యను ప్రకటించుటలో మాత్రమే కాకుండా, వారు తమయొక్క జీవితములో ఒక సాధకులుగా మారవలెను అన్నటువంటి ఉద్దేశముతో **Achievers** కూడిక జరుపబడుచున్నది. **2008**వ సంవత్సరము మొదలుకొని పరీక్షవ్రాయు విద్యార్థులకొరకు **Achievers** కూడికను ప్రతి సంవత్సరము జనవరి మరియు ఫిబ్రవరి నెలలో జరుపబడుచున్నది. ఇందులో వేలకొలది విద్యార్థులు కలుసుకొని ఆత్మవిశ్వాసముతో వెనుతిరిగి వెళ్ళారు. ఈ కూడిక ద్వారా లబ్దిపొందిన అనేక విద్యార్థులు నేడు పలు శాఖలలో ప్రకాశించుచున్నారు.





















# యవ్వనస్థుల ఉజ్జీవ కూడిక





ప్రభువును ఎరిగి రక్షించబడిన యవ్వనస్థులు, ఉజ్జీవమును రగిలించువారిగా మారవలెనని, జిల్లాలవారిగా, తాలుకవారిగా ఈ కూడిక జరిపించబడుచున్నది. తమిళనాడు, కేరళ, ఆంధ్ర మరియు ముంబయ రాష్ట్రములలో జరిపించబడిన ఈ కూడికల ద్వారా సుమారు 13,362 యవ్వనస్థులు ఉజ్జీవముకొరకు సిద్ధపడుటకు దేవుడు కృపననుగ్రహించారు.

# Revival Igniters నెలవారి ఐక్య కూడిక!














మనయొక్క యేసు విడిపించుచున్నాడు యవ్వనస్థుల పరిచర్యల ద్వారా జరిపించబడు యవ్వనస్థుల కూడికలో రక్షింపబడుచున్నటువంటి యవ్వనస్థులు, క్రీస్తులో ఇంకా ఎదిగి బలపడుటకు, శిష్యులుగా మారుటకును ప్రతినెల వెంబడించు (Follow up) కూడికలు జరిపించబడుచున్నది.

క్రీస్తునందు ఎదిగి బలపబడిన తరువాత లేఖన వాక్యములలో వేళ్ళూకుని ఎదుగుటకును, ప్రభువు కొరకు సాక్ష్యముగా నిలబడుట కొరకును, తమిళనాడు, ఆంధ్ర, కర్ణాటక మరియు మహారాష్ట్ర రాష్ట్రములలో ప్రతినెల 37 స్థలములలో Igniters నెలవారి కూడికలు జరిపించబడుచున్నది. ప్రతినెల 2000కన్నా ఎక్కువగా యవ్వనస్థులు ఈ ఐక్యత ద్వారా బలము పొందుచున్నారు.




























అదిమాత్రమే కాకుండ నెలలో చివరి ఆదివారము సామాజిక మాధ్యమాల ద్వారా Igniters నెలవారి కూడికను ప్రత్యక్షప్రసార కార్యక్రమము ద్వారా సుమారు 3000కి ఎక్కువైన యవ్వనస్థులు వీక్షించి లబ్దిపొందుచున్నారు దేవునికే మహిమ !



# Revival Igniters Camp

2019వ సంవత్సరము ఉజ్జీవములో లబ్దిపొందుటకొరకు 7 రకాలైనటువంటి యవ్వన తరమును (యువ తరాన్ని) నిలబెట్టెదను అని ప్రభువు వాగ్దానము చేసినట్లుగా తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రా, తెలంగాణ, దక్షిణ ఇండియా, ఉత్తర ఇండియ మరియు మహారాష్ట్ర రాష్ట్రములనుండి సుమారు 12 వేలకు పైబడిన యవ్వనస్థులను నాలుమావడి దేవునియొక్క గుడారములో దేవుడు తీసుకొని వచ్చారు. తరలి వచ్చి శిక్షణ తీసుకొన్న ప్రతి ఒక్కరిని జ్వాలతో నింపి పంపారు. 2021 మొదలుకొని 2023 వరకు 10కి పైబడిన ఉజ్జీవమును రగిలించేవారు శిబిరములు యవ్వనస్థులకు మాత్రము జరిపించబడినది. ఇందులో ఉజ్జీవముకొరకు ప్రార్థించుట యొక్క ఆవశ్యకతను, సువార్తను ప్రకటించుట యొక్క ఆవశ్యకతను గురించి సహో. మోహన్ సి. లాజరస్ గారు విడమరచి చెప్పారు. ప్రవచన తరము మరియు యుద్ధ తరము గురించి సహో. విన్ సెంట్ సెల్వాకుమారు గారు పంచుకొన్నారు. కలుసుకొన్నటువంటి అందరు యవ్వనస్థులను, ఉజ్జీవముకొరకు ప్రార్థించువారిగాను, దేశము యొక్క ఉజ్జీవమును వ్యాపింపజేయువారిగాను ప్రభువు మార్చి పంపారు. శిక్షణను తీసుకొన్నటువంటి ప్రతి ఒక్కరు వారివారి రాష్ట్రములలో సువార్తను ప్రకటించి ఆత్మలను రక్షించుచు వచ్చుచున్నారు.












# ఉత్తర ఇండియాలో ఉజ్జీవ సేన!

'ఇండియా అంతట గల యవ్వనస్థులను ఉజ్జీవములో ఉపయోగించెదను' అని దేవుడు వాగ్దానము చేసినట్లు ఉత్తర ఇండియా, దక్షిణ ఇండియా మరియు మహారాష్ట్ర రాష్ట్రములలో గల **3305** యవ్వనస్థులు ఉజ్జీవ జ్వాలను పొందుకొని **40** జిల్లాలలో సువార్తను ప్రకటించుచు ఈ సంవత్సరము మాత్రము **98,725** మందికి సువార్తను ప్రకటించుటకును, **3,10,084** గంటల సమయములు ప్రార్థించుటకును దేవుడు కృపననుగ్రహించారు. **445** ప్రార్థన బృందములు ప్రారంభించబడి **10,048** యవ్వనస్థులు కలిసి ప్రార్థించుచున్నారు. పరిచర్యలను కొనసాగించుచు అనుసరించుటకు దేవుడు కృపను అనుగ్రహించుచున్నాడు.















# ప్రార్థించే హస్తముతో

**జనవరి 2024**

## సామాజిక మాధ్యమ బానిసత్వము



చిన్నపిల్లలు మొదలుకొని పెద్దలవరకు అందరు సెల్ ఫోన్ ను ఉపయోగించుచున్నారు. 10 వయస్సు మొదలుకొని 13 వయస్సు వరకు గల విద్యార్థులలో, సామాజిక మాధ్యమాలను 51% మంది ఉపయోగించుచున్నారు.

యవ్వనతరము వారికి నెలకు సుమారు 3,400 సార్లు సామాజిక మాధ్యమాలను ఉపయోగించుచున్నారు. 13% టీనేజర్సు అశ్లీల వీడియోలను చూసి, వేరొకరిని అందించుచున్నారు.

7 మొదలుకొని 8 వయస్సు గల పిల్లలు ఎక్కువ సమయము సెల్ ఫోనులో గేమ్స్ ఆటలాడుచున్నటు పరిశోధన నివేదిక తెలియజేయుచున్నది.

మాధ్యమాలలో ఎక్కువ సమయమును వెచ్చించుటవలన చాలా ఇబ్బందులు కలుగుటతోపాటు, మానసిక ఒత్తిడిని ఇచ్చి శారీరకంగా అనారోగ్యమునకు కారణమగుచున్నది.

## ప్రార్థనవిన్నపములు

1. సెల్ ఫోనుకు బానిసత్వమును పొందియున్న ప్రతిఒక్కరు విడిపించబడుటకు ప్రార్థించండి.
2. సామాజిక మాధ్యమాలను ఉపయోగించే 51% చిన్నారులను బానిసత్వమునుండి బయటికి వచ్చునట్లు ప్రార్థించండి.
3. అశ్లీల వీడియోలను చూసి వేరొకరికి అందించే యవ్వనస్థులను ప్రభువు విడిపించునట్లు ప్రార్థించండి.
4. ఆన్ లైన్ గేమ్స్ కు బానిసగా మారియున్న పిల్లలు విడిపించబడునట్లు ప్రార్థించండి.
5. అంతర్జాల బానిసత్వముద్వారా మానసిక ఒత్తిడి, నిద్రలేమితనము, మానసిక అలసట వంటి రోగములచేత బాధించబడియున్న ప్రతిఒక్కరు వాటినుండి విడుదలను పొందుకొనునట్లు ప్రార్థించండి.

## ప్రార్థన విన్నపములు

1. ఎక్కువగుచున్న పక్షవాత రోగము పూర్తిగా నశించబడుటకు ప్రార్థించండి.
2. స్ట్రోక్ రోగము యవ్వన వయస్సుగలవారిని తాకునట్లు ప్రార్థించండి.
3. పొగత్రాగుట మరియు మద్యపానమునకు బానిసగా మారియున్న ప్రతిఒక్కరు విడిపించబడుటకు ప్రార్థించండి.
4. యవ్వనస్థులు సరైన ఆహారపు అలవాట్లను గైకొనుటద్వారా పక్షవాత రోగము రాకుండా తమను కాపాడుకొనుటకు ప్రార్థించండి.
5. ఈ రోగముచేత బాధించబడియున్న ప్రతిఒక్కరు త్వరలోనే స్వస్థత పొందుకొనునట్లు ప్రార్థించండి.




## యువతరాన్ని తాకిడి చేసే పక్షవాత రోగము



పక్షవాత రోగముచేత బాధించబడేవారియొక్క సంఖ్య ప్రతి సంవత్సరము ఎక్కువగుచున్నది. గడచిన కాలములకన్నా ప్రస్తుతం యవ్వనస్థులకు కూడా పక్షవాతము కలుగుచున్నట్లు వైద్యులు తెలియజేసియున్నారు. మెదడుకు వెళ్లే రక్త నాళములో ప్రతిష్ఠంభనలు మరియు మెదడులో గల రక్త నాళములో రక్త స్రావము కారణముచేత స్ట్రోక్ కలుగుతుంది. ఒకే స్థలములో ఎక్కువ సమయము కూర్చొని పనిచేయుట ద్వారాను, శారీరక బరువును చక్కగా నిర్వహించలేకపోవుటచేతను, పొగాకు మరియు మద్యపానమును వినియోగించుటద్వారాను పక్షవాతము వచ్చుటకొరకైన అవకాశములు ఎక్కువగా ఉంటుంది అని పరిశోధనలు తెలియజేయుచున్నది.



## యువతరము యొక్క వాహన ప్రమాదాలు

ప్రపంచ స్థాయిలో ఇండియాలో మాత్రమే ద్విచక్ర వాహనములు ఉన్నట్లు ఒక పరిశోధన తెలియజేసింది. 2022వ సంవత్సరము పరిస్థితిని బట్టి ఇండియాలో సుమారు 33 కోట్ల ద్విచక్రవాహనములు ఉన్నట్లుగా ఆ పరిశోధన తెలియజేసియున్నది. YouTube వీడియోస్ Shorts, Reels-లో Views ఎక్కువగా పొందుకొనుటకొరకు అనేకమైనటువంటి యవ్వనస్థులు బైక్ వీలింగ్ చేయుచున్నారు. నేటి యువతరము వారు reels మోహముతో తమయొక్క బైకులో కెమెరా లేదా స్టాండులో సెల్ ఫోనును అమర్చి, రహదారులపై ఏ వాహనము వచ్చినను, దానిని దాటుకొని వెళ్లి, స్పీడో మీటర్ మరియు వేగ చక్రమును నేరుగా ఫోటో పట్టి చూపించుచున్నారు. బైకులో వీలింగ్ చేసినట్లుగానే వెళ్లి ఎక్కువ విపత్తులు కలుగుట మాత్రమే కాకుండా వారు కూడా మరణమును పొందుచున్నారు.



## ప్రార్థన విన్నపములు

1. ద్విచక్ర వాహనమును ఉపయోగించేవారు జాగ్రత్తగా వాహనములను నడుపుటకు ప్రార్థించండి.

2. సాహసములను చేస్తూనే వాహనమును నడిపే యవ్వనస్థులలో అవగాహన కలుగునట్లుగా ప్రార్థించండి.

3. ప్రమాదాలను కలిగించే విధముగా వాహనమును నడిపేవారి యొక్క లైసెన్సులను ప్రభుత్వము రద్దు చేయుటకు ప్రార్థించండి.

4. బైకులో వీలింగ్ చేసి ప్రమాదాలను కలిగించి మరణములను కలుగకుండునట్లు, అవగాహనతో ఉండుటకు ప్రార్థించండి.

5. Views కొరకు, Likes-కొరకు కలుగబోవు ప్రమాదాలను అర్థముచేసుకోకుండా ముందుకు వెళ్లే యవ్వనస్థుల యొక్క ఆలోచనలో మార్పు కలుగునట్లు ప్రార్థించండి.



## ప్రకృతి ద్వారా కలిగే నష్టములు

మంచుకొండ జారుట, చలి, తుపాను, సుడిగుండపు గాలి, భూకంపము, వరద, ఉష్ణోగ్రత, కొండచరియలు జారుట, మెరుపు, భారీ వర్షము, అడవీ మంటలు అని పలురకాలుగా ప్రకృతి వైపరీత్యాల ద్వారా ప్రతి సంవత్సరము మనిషి ప్రభావమునకు లోనగుచున్నాడు. ప్రత్యేకముగా ఇండియాలో వాతావరణములో మార్పులు నియంత్రించుటకు, ప్రకృతిని కాపాడుటకును పలురకాలుగా ప్రణాళికలు రచించబడి, ఆచరణలో ఉన్నట్లు చెప్పబడుచున్నది. ఇండియాలో కలిగే మొత్తము మరణములలో 1.7 శాతపు మరణములు, ప్రకృతి వైపరీత్యముల ద్వారా మాత్రమే కలుగుచున్నది అని NCRB నివేదిక తెలియజేయుచున్నది. ప్రపంచస్థాయిలో ప్రతి సంవత్సరము 45,000 మంది ప్రకృతి వైపరీత్యాల ద్వారా మరణించుచున్నారు.



## ప్రార్థన విన్నపములు

1. ప్రకృతి ద్వారా నాశనములు రాకుండా నియంత్రించబడుటకును, ప్రజలు కాపాడబడునట్లు ప్రార్థించండి.

2. ప్రకృతిని కాపాడుటకు ప్రభుత్వము తీసుకునే చర్యలు తీవ్రముగా తీసుకొనునట్లు ప్రార్థించండి.

3. ప్రకృతి ద్వారా నాశనములద్వారా ద్వారా ప్రతి సంవత్సరము లక్షలకొద్ది ప్రజలు మరణించుట ఆపబడుటకు ప్రార్థించండి.

4. దీని గురించిన అవగాహన ప్రతి ఒక్కరికి కలుగుటకును, మనము జీవించు దేశము కాపాడబడునట్లు ప్రాణనష్టములు నివారించబడునట్లు ప్రార్థించండి.

5. ఈ నూతన సంవత్సరములో ఎటువంటి నాశనములును రాకుండునట్లు దేవుడు కాపాడుటకు ప్రార్థించండి.



# వార్షిక నివేదిక 2023

యేసు విడిపించుచున్నాడు పరిచర్యకొరకు దేవుడు అనుగ్రహించిన "10 సంవత్సరములలో **50** కోట్ల ఆత్మలకు సువార్తను ప్రకటించి, **5** కోట్లమంది ప్రజలను ఆదాయము చేయవలెను" అనబడే శ్రేష్ఠమైన దర్శనమును, దేవుడు తమ యొక్క ప్రణాళికలను నెరవేర్చుచున్నాడు. అందులో యవ్వనస్థుల పరిచర్య ద్వారా **10** కోట్లమంది యవ్వనస్థులకు సువార్తను ప్రకటించి 1 కోటి యవ్వనస్థులను ఆదాయపరచవలెనని ఇవ్వబడిన పెద్ద దర్శనమును తీవ్రముగా చేయుటకు దేవుడు కృపను అనుగ్రహించాడు. తమిళనాడు మొత్తము **5261** యవ్వనస్థులను సైన్యముగా రూపొందించి, దేశములో సువార్త విత్తనములను వేయువారిగాను, ఉజ్జీవపు అగ్నిని వ్యాపింపజేయువారిగాను రూపొందించుటకు దేవుడు బలమునుగ్రహించారు.

ఇంకా కర్నాటక, కేరళ, ఆంధ్ర మరియు తెలంగాణ వంటి దక్షిణ రాష్ట్రములలోను, ఉత్తర ఇండియా, తూర్పుఇండియా రాష్ట్రములలోను గల యవ్వనస్థులను ఆహ్వానించి ఉజ్జీవపు దర్శనమును ఇచ్చి ఇండియా మొత్తము ఉజ్జీవపు జ్వాలను వ్యాపింపజేయువారిగా రూపొందించి పంపునట్లు దేవుడు కృపను అనుగ్రహించారు.

ఈ యొక్క **Revival Igniters** ద్వారా దేవుడు బలమైన క్రియలను దేశములో చేయుచున్నారు. గడచిన మూడు సంవత్సరములలో **(2023-2023) 11,35,964** గంటల సేపు దేశముకొరకు ప్రార్థించుటకును, **65,45,179** మంది సువార్తను నేరుగాను, మీడియా ద్వారాను ప్రకటించబడుటకు కృపననుగ్రహించారు.

ఈ ఉజ్జీవపు జ్వాలను తమయొక్క రాష్ట్రములలోను, జిల్లాలలోను ఇంకా తీవ్రముగా వ్యాపింపజేయుటకు దేవుడు వీరినందరిని ప్రేరేపించి నిలబెట్టుటకు మీ ప్రార్థనల ద్వారా సహకరించండి.

**2030**కంతా **10** కోట్లమంది యవ్వనస్థులు కలుసుకొనుటకు 1 కోటిమంది యవ్వనస్థులు రక్షణలోనికి నడిపించబడుటకును ప్రార్థించుదాం! పనిచేద్దాం!





యేసు విడిపించుచున్నాడు

# యవ్వనస్థుల ప్రపంచం

## టెలివిజన్ కార్యక్రమము



యేసయ్యను ఎరుగని యవ్వనస్థులకు, టెలివిజన్ మరియు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రతి వారము శనివారము ఉదయము 6:30 గంటలకు యవ్వనస్థులకు తగిన విధముగా షార్ట్ ఫిల్మ్స్, నిజము తెలుసుకో అన్నటువంటి కార్యక్రమములు (ఒంటరితనము, సొమ్మసిల్లుట, ప్రేమించుట పాపమా, శరీరమును దాని యిచ్ఛ) వంటి చాలా సలహాలు అందించుటతోపాటు, సాధకులయొక్క సాక్ష్యములు, ఆరాధనతో కూడిన దేవుని సందేశములు మాత్రమేకాకుండా ఇంకా చాలా క్రొత్త క్రొత్త కార్యక్రమములు విడుదలచేయబడబోవుచున్నది. యవ్వనస్థులు సులభంగా అర్థం చేసుకొనుటకు షార్ట్ ఫిల్మ్స్ (shorts) ద్వారా సువార్త ప్రకటించబడుచున్నది. దీని ద్వార 2023వ సంవత్సరము 7,09,171 మంది ఆశీర్వదించబడియున్నారు.








యేసు విడిపించుచున్నాడు

## ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

**చిత్తూరులో**

D.No. 2-1016, 1st Floor,
Kamlambal Street,
Readspet, Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
**Ph: 94877 34603.**

**హైదరాబాద్ లో**

No. 6-3-1090/C/4,
Rajbhavan Road, Somajiguda,
Hyderabad - 500 082.
**Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020**

**తిరుపతి లో**

D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
**Ph: 94889 38305**

**Timing: 9:00 A.M. to 7:00 P.M.**

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.

మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు, **సహో. మోహన్ సి లాజరస్**

# నూతన సంవత్సరపు నిర్ణయములు....

2023వ సంవత్సరము అంతములోనే అనేకులు నూతన సంవత్సరపు నిర్ణయాలను తీసుకొనెదరు. కాని ఆ నిర్ణయాలను కొంతమంది మాత్రమే నెరవేర్చెదరు. మనము తీసుకునే నిర్ణయములు మనద్వారా నెరవేర్చబడేటువంటివిగా ఉండవలెను, 2024వ సంవత్సరము మీరు తీసుకోగలిగే కొన్ని నిర్ణయములు...



- ప్రతిరోజు 1 గంత సేపు వ్యాయామము చేయుట.
- వంట, కుట్టు పని వంటివి ఏదో ఒక పనిని నేర్చుకొనుట.
- ఉద్యోగ స్థలములలో పదోన్నతి పొందదలచినవారు ఉన్నతమైన విద్యనభ్యసించుట.



- క్రొత్త భాషలను నేర్చుకొనుట.
- ప్రతిరోజు జనరల్ నాలెడ్జ్ పుస్తకములను చదువుట.
- ప్రతిరోజు దినచర్య వ్రాయుట.
- ప్రతిరోజు కుటుంబము సభ్యులతో సమయమును వెచ్చించుట.



- ప్రతిరోజు ఉదయము వార్తలను చదువుట.
- ప్రతిరోజు వేకువజామున నిద్రలేచుట.
- సరైన సమయమందు ఆహారము తీసుకొనుట.
- సామాజిక మాధ్యమాలలో సమయమున వృధాచేయుటను తగ్గించుట.
- మీకు నచ్చిన ప్రదేశములకు ప్రయాణము చేయుట.
- చిన్న వ్యాపారస్థులకు కృతజ్ఞతను చెప్పే అలవాటును కలిగించుట.
- అంగడిలో ఆహారమును తీసుకొని భుజించుట తప్పించి ఇంట్లోనే వండి భుజించుట.
- మంచి పరిశుభ్రతనును అవలంభించుట.
- జీతపు డబ్బులో కనీసము 20% ఆదాయము చేయుట.
- పొగత్రాగుట, త్రాగుడు వంటి ఏదైన అలవాటు ఉండినట్లయితే, ఆరోగ్యకరమైన జీవితమును జీవించుటకు ఆ యొక్క అలవాటును వదిలివేయుట.
- బీద విద్యార్థులకు ఉచితముగా విద్యను నేర్పించుట.
- నచ్చిన స్థలములకు విహారయాత్ర వెళ్లుట.
- మంచి స్నేహితులను ఏర్పరచుకొనుట.
- ఈ సంవత్సరమునుండి ఎవరి వద్దను అప్పు తీసుకొనకూడదు అని నిర్ణయించుకొనుట.

**ఇటువంటి నూతన సంవత్సరపు నిర్ణయములను తీసుకొని అలాగే వదిలివేయకండి. మీరు తీసుకున్న పనిని పూర్తిచేయుటకు మీ యొక్క సంపూర్ణ సహకారమును అందించుట ఆవశ్యకము. పట్టువదలని ప్రయత్నమునకు ఎల్లప్పుడు విజయమే కొన్ని మంచి నిర్ణయములను తీసుకొని జీవితములో ముందుకెళ్లండి.**